# ఈనాడు
## తూర్పుగోదావరి

ఆదివారం 25 మార్చి 2018 ·· 20 పేజీలు


## 27న జేఎన్‌టీయూకే క్రీడా దినోత్సవం

**వెంకట్‌నగర్:** జేఎన్‌టీయూకేలో ఈ నెల 27న క్రీడా, కళాశాల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వర్సిటీ పీఆర్వో సి.హెచ్.సాయిబాబు శనివారం తెలిపారు. వీసీ వీఎస్ఎస్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఒలింపిక్ పతక విజేత శ్రీమతి కరణం మల్లేశ్వరి కార్యక్రమానికి విచ్చేయనున్నట్లు తెలిపారు.



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

## విపత్తు... చేద్దాం చిత్తు

**వెంకట్‌నగర్, న్యూస్‌టుడే:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎన్.ఎస్.ఎస్.విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జేఎన్‌టీయూలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అలూమ్ని ఆడిటోరియంలో విపత్తు నిర్వహణ-ప్రథమ చికిత్స అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొ జి.వి.ఆర్.ప్రసాద్‌రాజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ వై.డి.రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రమాదాలు సంభవించినపుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించే విధానంపై, అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు మంటలను నిలువరించే విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రమాదాలు సంభవించే సమయంలో నిలువరించే విధానాలపై అవగాహన కల్పించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మధుసూదనప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.